



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, జూలై 5, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు 4.17 లక్షల కోట్లే: హరీశ్

**ఈ విషయంపై ఎక్కడైనా చర్చకు సిద్ధం**

**సీఎం, ఆర్థిక మంత్రి చెప్పిన అప్పుల లెక్కలలో పొంతన లేదు**

**ప్రజల దృష్టి మళ్లించేందుకే కొత్త కొత్త గణాంకాలు చెబుతున్నారు**

**కాంగ్రెస్ ప్రభుత్వం 3 ఏళ్లలో 4.50 లక్షల కోట్ల అప్పు చేసింది**

**అప్పుల సమీకరణలో బ్రోకర్లకు భారీ కమీషన్లు చెల్లిస్తున్నారు: హరీశ్**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అప్పుల అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య కొనసాగుతున్న రాజకీయ వివాదం మరోసారి ముదిరింది. రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో రూ. 8.21 లక్షల కోట్ల అప్పు చేశారంటూ చేస్తున్న ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని పేర్కొంటూ, గణాంకాలతో నిరూపించేందుకు అసెంబ్లీలోనైనా, బహిరంగ వేదికపైనైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలు, ప్రభుత్వంపై వస్తున్న అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రోజుకో కొత్త అప్పుల లెక్క చెబుతున్నారని విమర్శించారు. శనివారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే కేపీ వివేక్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడిన హరీశ్‌రావు.. శుక్రవారం భట్టి విక్రమార్క వెల్లడించిన అప్పుల గణాంకాలకు పాయింట్ టు పాయింట్ సమాధానం ఇచ్చారు. రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారవని వ్యాఖ్యానించిన ఆయన.. బీఆర్ఎస్ మాట అసెంబ్లీలో ఒకటే, బయట ఒకటేనని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం శ్వేతపత్రంలో ఒకలా, అసెంబ్లీలో మరోలా, మీడియా సమావేశాల్లో ఇంకోలా గణాంకాలు చెబుతోందని విమర్శించారు. బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, కేసీఆర్ శిష్యుడిగా చెబుతున్నానని పేర్కొంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పు రూ. 4.17 లక్షల కోట్లేనని మరోసారి స్పష్టం చేశారు. భట్టి విక్రమార్క విడుదల చేసిన గణాంకాల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు ఉన్న రూ. 84,268 కోట్ల అప్పుతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 డిసెంబర్ 7 నుంచి 2024 మార్చి 31 వరకు తీసుకున్న రూ. 15,118 కోట్ల రుణాలను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ ఖాతాలో కలిపేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ రెండు మొత్తాలు కలిపి

(మిగతా 2వ పేజీలో)

# రామరాజ్యమా.. రావణ రాజ్యమా? తీర్పు ప్రజలదే: సీఎం

**బీఆర్ఎస్ పాలనను రావణ రాజ్యంతో పోల్చిన ముఖ్యమంత్రి**

**బీఆర్ఎస్‌కు చరమగీతం పాడేది ప్రజలే: రేవంత్**

**20 ఏళ్ల ప్రస్థానం.. రాజకీయ సమరానికి మిడ్జిల్ సాక్ష్యం**

**రాహుల్ గాంధీకి మద్దతుగా ఉండాలని ప్రజలకు పిలుపు**

**రూ.20 కోట్ల నిధుల ప్రకటనతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**పదేళ్ల అప్పులు, కుటుంబ ఆస్తులపై బీఆర్ఎస్‌ను నిలదీసిన సీఎం**

**20 ఏళ్ల ప్రస్థానానికి మిడ్జిల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన రేవంత్**



మహబూబ్‌నగర్: ప్రజలే ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చిందని, రాష్ట్రానికి రాముడి పాలన కావాలా.. రావణుడి పాలన కావాలా అన్నది ప్రజలే ఆలోచించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపిస్తూ, మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న వారి ఉద్దేశం ప్రజాసేవ కాదని విమర్శించారు. ప్రజాప్రతినిధిగా తన 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన ఆత్మీయ కృతజ్ఞత సభలో సీఎం ప్రసంగించారు. అంతకుముందు నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం, అనంతరం డీసీసీబీ మాజీ చైర్మన్ ధ్యాప గోపాల్‌రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను

(మిగతా 2వ పేజీలో)

## బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తాడు



**::: బండి భగీరథ్ కేసులో హైకోర్టుకు పోలీసులు**

**పోక్సో కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడికి బెయిల్ ఇవ్వొద్దన్న పోలీసులు**

**హైకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిన దర్యాప్తు అధికారులు**

**మైనర్‌ను లొంగదీసుకుని లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు**

## కవిత పార్టీకి భారీ షాక్... టీఆర్ఎస్ పేరు మార్చుకోవాల్సిందే అంటూ ఈసీ ఆదేశం

**తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరుతో కవిత పార్టీ ఏర్పాటు**

**టీఆర్ఎస్ పేరుతో ఓటర్లలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్న ఈసీ**

**15 రోజుల్లో 3 ప్రత్యామ్నాయ పేర్లను సమర్పించాలని ఆదేశం**




## హైదరాబాద్ ట్రిపుల్ ఐటీలో విషాదం.. ఆరో అంతస్తు నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

**మృతుడు ఖమ్మం జిల్లాకు చెందిన అభిరూప్‌గా గుర్తింపు**

**తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి**

**కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



## సంక్షోభంలో టీఎంసీ.. మమతా బెనర్జీ కీలక నిర్ణయం



**బెంగాల్ రాష్ట్ర అధ్యక్ష పదవిని చేపడుతున్నట్లు మమత ప్రకటన**

**కొన్ని గంటల ముందే పదవికి రాజీనామా చేసిన చంద్రిమా భట్టాచార్య**

**కొత్త అధ్యక్షుడిని నియమించడం లేదని, తానే బాధ్యతలు నిర్వహిస్తానన్న మమత**



## శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం: ప్రధాని మోదీ

**21వ శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని భారత్ విజయవంతంగా అధిగమించిందని వెల్లడి**

**పశ్చిమాసియా యుద్ధం వల్ల తలెత్తిన సంక్షోభాన్ని వ్యూహాత్మకంగా ఎదుర్కొన్నామని స్పష్టం**

**చమురు రంగ కంపెనీలు రూ. 75,000 కోట్లకు పైగా నష్టాలను భరించాయని వెల్లడి**

**ఇంధనం అందించే దేశాల సంఖ్యను 40కి పెంచుకున్నామన్న మోదీ**

## తెలంగాణ... పాక్, శ్రీలంకలా దివాలా తీస్తుంది


**కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై బండి సంజయ్ ఫైర్**

**రాష్ట్రాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అప్పుల కుప్పగా మార్చాయన్న సంజయ్**

**రూ. 10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై రుద్దారని మండిపాటు**

**రాష్ట్రం అభివృద్ధిపథంలో సాగాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని వ్యాఖ్య**

తెలంగాణను అప్పుల కుప్పగా మార్చడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద తేడా లేదు అంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలో ఈరోజు పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్,



(మిగతా 2వ పేజీలో)

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండాలి

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో క్షేత్రస్థాయిలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు సైనికుడిలా పని చేయాలి

## టీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కందాడి మణిపాల్ రెడ్డి పిలుపు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు నూతన ఓటర్లుగా నమోదు అయ్యేలా గ్రామస్థాయి టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పని చేయాలని టీఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కందాడి మణిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజు యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితో మాట్లాడుతూ, నూతన ఓటర్ల నమోదు జరిగేలా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) ప్రక్రియలో నియోజకవర్గ స్థాయి నాయకులు మండల స్థాయి గ్రామస్థాయి నాయకులతో సమన్వయం చేసుకుంటూ,నిరంతరం ఓటర్లకు అందుబాటులో ఉండాలని అన్నారు.ఇంటింటికీ వెళ్లి నూతన ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు

# టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తన్నీరు శ్రీనివాస్

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పనిచేస్తా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్, జూలై 04 :


తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు నాయకుడు తన్నీరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్ అంబర్‌పేటలోని పద్మావతి డీపీ రెడ్డి హాల్‌లో నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర కో-కన్వీనర్లు, మాజీ పదాధికారులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, నేషనల్ కౌన్సిల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. సమావేశంలో ఫెడరేషన్ ప్రస్తుత పరిస్థితులు, జిల్లా కోర్టులు, హైకోర్టులో కొనసాగుతున్న కేసుల పురోగతి, సభ్యత్వ నమోదు, జిల్లా మహాసభలు, రాష్ట్ర మహాసభల నిర్వహణతో పాటు భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.అంచెలంచెలుగా ఎదిగిన జర్నలిస్టు నాయకుడు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాకు చెందిన తన్నీరు శ్రీనివాస్ టిడబ్ల్యూజేఎఫ్‌లో జిల్లా అధ్యక్షుడిగా, అనంతరం రాష్ట్ర కార్యదర్శిగా సమర్థవంతంగా సేవలందించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన ఆయనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై రాష్ట్ర వ్యాప్తంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖలు, జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్యతో పాటు రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, నేషనల్ కౌన్సిల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం మరింత చిత్తశుద్ధితో పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# పత్రికా కార్యాలయ తనిఖీలకు కంట్రిబ్యూటర్లు

## మేడ్చల్ జిల్లా సమాచార శాఖ అధికారిణి తీరుపై ఎడిటర్ల అభ్యంతరం

## జిల్లా కలెక్టర్,ఐఎన్పిఆర్ కమిషనర్‌కు ఫిర్యాదు







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్, జూలై 4 :

మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారిణి స్వర్ణలత పత్రికా కార్యాలయాల పరిశీలన కోసం ప్రైవేట్ వ్యక్తులు, కంట్రీబ్యూటర్ల సేవలను వినియోగించారనే ఆరోపణలు వివాదానికి దారితీశాయి. ఈ చర్య ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని పలువురు పత్రికల యాజమాన్యాలు, ఎడిటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, అన్ ఎంపానల్ కేటగిరికి చెందిన దినపత్రికల కార్యాలయాలు వాస్తవంగా పనిచేస్తున్నాయా లేదా, అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయా అనే అంశాలను సంబంధిత సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది స్వయంగా పరిశీలించి నివేదిక సమర్పించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. అయితే మేడ్చల్ జిల్లాలో అధికారిక తనిఖీల బాధ్యతను శాఖ అధికారులు స్వయంగా నిర్వర్తించకుండా, ప్రైవేట్ వ్యక్తులు, ఇతర డిజిటల్, ఈ పత్రికలకు చెందిన కంట్రీబ్యూటర్ల ద్వారా విచారణ చేయించినట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. ఇది పరిపాలనా నిబంధనలకు విరుద్ధమే కాకుండా, సహజ న్యాయ సూత్రాలకు భంగం కలిగించే చర్యగా పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఒక పత్రికకు చెందిన ప్రతినిధులతో మరో పత్రిక కార్యాలయాలపై సమాచారం సేకరించడం నిష్పాక్షికతను దెబ్బతీసే అవకాశముందని, దీనివల్ల పత్రికల మధ్య అనవసర విభేదాలు తలెత్తే ప్రమాదం ఉందని జర్నలిస్టు వర్గాలు పేర్కొంటున్నాయి. ఇటువంటి వ్యవహారం మీడియా స్వతంత్రతపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతూ పలువురు పత్రికల ఎడిటర్లు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ముకుంద రెడ్డిలకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అధికారిక తనిఖీలను నిబంధనలకు అనుగుణంగా సంబంధిత శాఖ అధికారుల ద్వారానే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, ఈ వ్యవహారంపై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మేడ్చల్ జిల్లా డిపిఆర్ఓ స్వర్ణలత పని తీరు, అధికార దుర్వినియోగంపై తగిన చర్యలు తీసుకోవాలని పలు పత్రికల యజమానులు కోరుతున్నారు.

# శతాబ్దాల క్రితం ఓ సుందర నగరం..... ఇప్పుడు అచ్చమైన పల్లెటూరు మన కొలనుపాక.!

## అష్టాదశ కులాల వీరశైవ మఠాల ఆధ్యాత్మిక నగరి.!

## రాష్ట్రకూట,చాళుక్య, కందూరు చోళ, కాకతీయుల పాలన కేంద్రం గత వైభవ ఘన కీర్తి పతాక.. కొలనుపాక..





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

కొలనుపాకలో స్వయంభూ సోమేశ్వరుడు కొలువైన క్షేత్రం. వీరశైవ పంచాచార్యులలో ఒకరైన రేవణ సిద్ధేశ్వరుని జన్మభూమి. శ్వేతాంబర జైనుల ఆధ్యాత్మిక కేంద్రం. దైవారాధనకు అందరూ అర్హులేనని చాటిన సమతా సందేశం. వీరశైవాన్ని దశదిశలా వ్యాప్తి చేసిన దక్షిణ కాశి. అష్టాదశ కులాల వీరశైవ మఠాల ఆధ్యాత్మిక నగరి. రాష్ట్రకూట, చాళుక్య, కందూరు చోళ, కాకతీయుల పాలనా కేంద్రం. గత వైభవ ఘనకీర్తి పతాక.. కొలనుపాక. శతాబ్దాల క్రితం ఓ సుందర నగరం. ఇప్పుడు అచ్చమైన పల్లెటూరు. యాదాద్రి భువనగరి జిల్లా ఆలేరు పట్టణానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. వెయ్యేండ్లకు పూర్వమే ఓ వెలుగు వెలిగిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక, రాజకీయ రంగస్థలి. జైన వైభవానికి, వీరశైవ విజృంభణకు నిలువెత్తు సాక్ష్యం. కానీ శైవ, బౌద్ధ, జైన, వైష్ణవాల ఘర్షణలో తన అస్తిత్వాన్నికోల్పోయింది. నాటి కులమతాల ఆనవాళ్లు కొలనుపాక సామాజిక జీవితాన్ని మనకు కథలుగా చెబుతాయి.! ఈ ఆలయంలో భగవాన్ ఋషభాణధుడు, నేమినాధుడు, మహావీరుడు అనే ముగ్గురు తీర్థకరుల విగ్రహాలు ఉన్నాయి ఇక్కడి పచ్చని రాయితో జాడే చెక్కబడిన మహావీరుని విగ్రహాన్ని స్థానికంగా మాణిక్య స్వామి అని పిలుస్తారు పునర్నిర్మాణం 1960లో ఈ ఆలయాన్ని రాజస్థాన్ గుజరాత్ రాష్ట్రాలకు చెందిన 150 మందికి పైగా శిల్పులతో పునరుద్ధరించారు.

# అధైర్య పడవద్దు ఆకలేస్తే మా సమితి మీకు అమ్మగా అండగా ఉంటుంది -డా, కపిల్ కుమార్ అగర్వాల్

## రామ్ చంద్రారెడ్డి గారి సౌజన్యంతో అనాధ పాఠశాల విద్యార్థులకు ప్రసాద వితరణ





వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో రాంచంద్రారెడ్డి గారి సౌజన్యంతో అనాధ పాఠశాల విద్యార్థులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కృష్ణ గోపాల్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ఆ ధైర్య పడవద్దు మీకు నేను అండగా ఉంటానని విద్యార్థులతో మాట్లాడారు. మీకు ఆకలేస్తే మా సంస్థ మీకు అమ్మగా అండగా ఉంటుందని అన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవాసమితి అధికారులు, సభ్యులు పాల్గొన్నారు

# ఆలయ పూజారుల జీతాలపై పిల్.. విచారణకు సుప్రీంకోర్టు నో

## ప్రభుత్వ నియంత్రణలోని ఆలయ పూజారుల జీతభత్యాలపై దాఖలైన పిల్ తిరస్కరణ

## ఈ విషయంలో జోక్యం చేసుకోలేమన్న సుప్రీంకోర్టు ధర్మాసనం

## సంబంధిత అధికారులను ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ అనుమతి

## పూజారులను ఉద్యోగులుగా గుర్తించాలని పిటిషన్‌లో అభ్యర్థన



దేశవ్యాప్తంగా ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న పూజారులు, సేవాదార్లు, ఇతర సిబ్బందికి ఏకరీతి వేతనాలు, సంక్షేమ ప్రణాళికను రూపొందించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే... న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ ఈ పిల్ దాఖలు చేశారు. ప్రభుత్వ ఆధీనంలోని ఆలయాల్లో పనిచేస్తున్న పూజారులు, సిబ్బంది వేతనాలు, సేవా నిబంధనలను సమీక్షించేందుకు జ్యుడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. వేతనాల కోడ్ 2019లోని సెక్షన్ 2(కే) ప్రకారం పూజారులను, ఆలయ సిబ్బందిని ‘ఉద్యోగులు’గా గుర్తించి, వారికి కనీస వేతనం, ఇతర కార్మిక సంక్షేమ రక్షణలు కల్పించాలని అభ్యర్థించారు. ప్రభుత్వాలు ఆలయాలపై పరిపాలన, ఆర్థిక నియంత్రణ చేపట్టినప్పుడు ప్రభుత్వానికి పూజారుల మధ్య యజమాని–ఉద్యోగి సంబంధం ఏర్పడుతుందని పిటిషనర్ వాదించారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో పూజారులు, సిబ్బంది కేవలం రూ.1,000 నుంచి రూ.5,000 మధ్య ఉన్న నామమాత్రపు గౌరవ వేతనాలు, దక్షిణలపై ఆధారపడి జీవిస్తున్నారని, వారికి పెన్షన్, ఆరోగ్య సంరక్షణ వంటి సామాజిక భద్రత కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఆలయాల నియామకాలు, ఆదాయంపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటూ, అక్కడి సిబ్బందికి కార్మిక సంక్షేమ ప్రయోజనాలు నిరాకరించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21 కింద కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని ఆయన వాదించారు. అయితే, ధర్మాసనం ఈ పిల్ విచారణకు విముఖత వ్యక్తం చేయడంతో సంబంధిత అధికారులను ఆశ్రయించేందుకు స్వేచ్ఛనిస్తూ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి ఇవ్వాలని అశ్విని ఉపాధ్యాయ్ కోరారు. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది. పిటిషనర్ ఉపసంహరించుకున్న కారణంగా ఈ వ్యాజ్యాన్ని కొట్టివేస్తున్నట్లు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

## దొడ్డి కొమురయ్య మహోన్నత వ్యక్తి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం, జులై 4 వార్త మిర్రర్ :

దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ కూడలిలో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, గుండారపు శ్రీనివాసరెడ్డి లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య మహోన్నత వ్యక్తి అని, విసునూరు దొరల నిరంకుశత్వాన్ని నిరసిస్తూ, వెట్టిచాకిరిని నిర్మూలనకై ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉస్మాన్, అల్లాడి కృష్ణ యాదవ్, ఎల్లేష్ యాదవ్, యాదగిరి, నర్సింగ్ రావు, శ్రీశైలం, బక్కయ్య, గట్టయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సూర్ణం రాజేష్ దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


నాచారం, జులై 4 వార్త మిర్రర్ :

మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆస్పత్రి నిర్మా ణం పూర్తయి అందుబాటులోకి వస్తే మల్లాపూర్, నాచారం, కాప్రా, హబ్సిగూడ, చర్లపల్లి తదితర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతా యని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, అత్యవసర చికిత్సలు సైతం సమీపంలోనే లభించే అవ కాశం ఉంటుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఆధునిక సౌకర్యాలతో ఆస్పత్రిని అభివృద్ధి చేసి ప్రజ లకు అంకితం చేయనున్నట్లు చెప్పారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు సేవలు అందు బాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## శిల్పారామం లో అలరించిన వారంతపు సంస్కృతిక కార్యక్రమాలు.....

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఎత్నిక్ హాల్ లో భరతనాట్యం , కూచిపూడి మరియు కథక్ నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీమతి నిత్య మనందరం శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో రంగపూజ, పుష్పాంజలి, బొమ్మ బొమ్మ, ముద్దుగారేయశోద, గణేశా కౌతం, మామవతు శ్రీ సరస్వతి, మూషిక వాహన మొదలైన అంశాలను కళాకారులూ అన్వి, శ్రీనిక, తేజస్విని, ప్రియం, అనన్య, లక్ష్మీసహస్ర మొదలైన వారు ప్రదర్శించారు. జాతీయ మేధోపరమైన వైకల్యం ఉన్న వ్యక్తుల సాధికారత సంస్థ నుండి కళాకారులూ తేజస్విని, సాహితి, మనస్విని, శ్రీకరీ , యజ్ఞేశ్ లు స్వాగతం కృష్ణ మరియు నటరాజ స్తోత్రం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి ప్రాచి శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో తరణ, కృష్ణ కవిత, గణేష్ వందన, రాజ్ జోగ్ మొదలైన అంశాలను ప్రియాల్, దివ్యశ్రీ, ఆరోహి, సంజన , అధ్య, అద్వికా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## తెలంగాణ తొలి అమరుడు
## దొడ్డి కొమరయ్యకు తాజ్ పూర్ లో ఘన నివాళి

### దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగించాలి -సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణా రైతాంగ సాయుదపోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య గారి వర్ధంతి సందర్భంగాతాజ్ పూర్ లో అధికారికంగా ఆ మహనీయుని వర్ధంతి కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్, మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ రోజు తాజ్ పూర్ లో ఆ మహనీయున్ని స్మరించు కుంటూ తాజ్ పూర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్,మరియు కురుమ సంఘం నాయకులు, కుల పెద్దలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# షేర్స్ బజార్. పేరిట ప్రజలకు కుచ్చుటోపి పెట్టిన భూపాల్ నాయక్....

### అధిక వడ్డీ ఆశ చూపి కోట్ల రూపాయలు టోకరా....

### కిసాన్ పరివార్, కిసాన్ పరివార్ లిమిటెడ్, కిసాన్ పరివార్ ఇండస్ట్రీస్, షేర్స్ బజార్ ను నమ్మి మోసపోయిన పెట్టుబడిదారులు....

### సైబరాబాద్ ఈ.ఓ.డబల్యూ అధికారాలు ల ను ఆశ్రయించిన బాధితులు...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ?అధిక వడ్డీలు ఇస్తామంటూ నమ్మబలికి, అమాయక ప్రజల నుంచి వేల కోట్ల రూపాయలు వసూలు చేసి చేతులెత్తేసిన 'కిసాన్ పరివార్' సంస్థల నిర్వాహకుడు భూపాల్ నాయక్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. కిసాన్ పరివార్, కిసాన్ పరివార్ లిమిటెడ్, కిసాన్ పరివార్ ఇండస్ట్రీస్, షేర్స్ బజార్ పేరిట కంపెనీలను స్థాపించిన భూపాల్ నాయక్, పెట్టుబడిదారులను భారీగా ఆకర్షించి చివరకు బోర్డు తిప్పేశాడు.

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్

ఈ భారీ కుంభకోణానికి సంబంధించి గుజరాత్ పోలీసులు గతంలోనే భూపాల్ నాయక్‌పై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. కాగా, పది రోజుల క్రితం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకున్న శంషాబాద్ పోలీసులు, తదుపరి విచారణ నిమిత్తం అతడిని గుజరాత్ పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం నిందితుడిని గుజరాత్ నుండి హైదరాబాద్‌కు తీసుకువస్తున్నట్లు సమాచారం.

### సైబరాబాద్ సీపీ ఆఫీస్ మెట్లెక్కిన బాధితులు

తమకు జరిగిన అన్యాయంపై బాధితులు శనివారం సైబరాబాద్ సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. 2022 నుంచి తాము ఈ సంస్థలో పెట్టుబడులు పెడుతున్నామని, ప్రారంభంలో ఏడాది పాటు సక్రమంగానే వడ్డీలు చెల్లించి, ఆ తర్వాత నమ్మించి ముంచేశారని మీడియా ముందు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘోరంపై స్పందించిన పోలీసులు, విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు హామీ ఇచ్చారు.




### దేశవ్యాప్తంగా 6,000 మంది బాధితులు

ఈ కుంభకోణంలో దేశవ్యాప్తంగా సుమారు 6,000 మంది బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు 1,200 మంది వరకు మోసపోయారు. మధ్యతరగతి ప్రజలే లక్ష్యంగా ఈ మోసం సాగింది.

### బాధిత మహిళ ఆవేదన:

"నా కూతురి పెళ్లి కోసం దాచుకున్న డబ్బులన్నీ ఎక్కువ వడ్డీ వస్తుందనే ఆశతో ఇందులో పెట్టుబడి పెట్టాను. తీరా వీళ్లు బోర్డు తిప్పేయడంతో వేరే దారి లేక అప్పులు చేసి కూతురి పెళ్లి చేయాల్సి వచ్చింది. మాలాంటి మధ్యతరగతి వాళ్లంతా రోడ్డున పడ్డారు. ప్రభుత్వమే చొరవ తీసుకుని మాకు న్యాయం చేయాలి అన్ని వారు కోరారు. కంపెనీల పేరిట వేల కోట్లు వసూలు చేసిన ఈ భారీ స్కామ్‌పై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు.

# నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం ప్రారంభించిన

### ఈ ఎల్ వి భాస్కర్

సంస్థాన్ నారాయణపురం జులై 04, ( వార్త మిర్రర్ ):

నారాయణపురం మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలో ఈఎల్వీ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఈరోజు ఫౌండేషన్ చైర్మన్ డా. ఈ.ఎల్.వి. భాస్కర్ ఘనంగా ప్రారంభించారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార సమయంలో అల్లందేవిచెర్వు గ్రామాన్ని సందర్శించిన డా.ఈ.ఎల్.వి. భాస్కర్ గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ ప్రభుత్వ పాఠశాల ఒకే గదిలో కొనసాగుతోందని వివరించారు. దీనికి స్పందించిన భాస్కర్ , సుర్వి సౌజన్య రాజు గౌడ్ సర్పంచ్‌గా ఎన్నికైతే గ్రామానికి నూతన పాఠశాల భవనాన్ని నిర్మించి అందజేస్తానని హామీ ఇచ్చారు.హామీ మేరకు సుర్వి సౌజన్య రాజు గౌడ్ సర్పంచ్‌గా ఎన్నికైన వెంటనే శంకుస్థాపన చేసి,కేవలం ఆరు నెలల వ్యవధిలోనే నాలుగు తరగతి గదులతో కూడిన ఆధునిక పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ఈరోజు ప్రజలకు అంకితం చేశారు.అనంతరం డా. ఈ.ఎల్.వి. భాస్కర్, గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ , మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు , ప్రధానోపాధ్యాయులు కనక శీను , చైర్మన్ సుర్వి అలివేలు నగేష్ గౌడ్ ,ఉపసర్పంచ్ ముక్కర్ల కవితా స్వామి యాదవ్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు వంటల సువర్ణ గణేష్ యాదవ్,సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్, సుర్వి వినోద్ గౌడ్, సుర్వి లింగస్వామి గౌడ్,గుండు లింగస్వామి గౌడ్,అంతటి శివశంకర్ గౌడ్,గోధుమ గడ్డ భవాని లింగారెడ్డి సంయుక్తంగా నాలుగు తరగతి గదులను ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. ఎల్.వి. భాస్కర్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి, ప్రతి నెల జరిగే పేరెంట్--టీచర్ సమావేశాలకు హాజరై వారి విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలిఅని పిలుపునిచ్చారు.అలాగే భవిష్యత్తులో ఈఎల్వీ భాస్కర్ ఫౌండేషన్ ద్వారా విద్య,వైద్యం,ఉపాధి రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ లారీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బూడిద నందా రెడ్డి,చిల్లాపురం సర్పంచ్ రామ నర్సయ్య , అంకిరెడ్డి గూడెం సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్, అల్లాపురం సర్పంచ్ టేకుల మంజులా రెడ్డి,రెడ్డి భావి సర్పంచ్ నందగిరి వెంకటేష్ గౌడ్,మందోల్లగూడం సర్పంచ్ తంగెళ్ల వెంకటేష్ ,చౌటుప్పల్ 16వ వార్డు కౌన్సిలర్ బుద్ద సురేష్, గతంలో అల్లందేవిచెర్వు పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు పిట్టల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ సుర్వి యాదయ్య గౌడ్, స్కూల్ టీచర్లు పుణ్యవతి ,ప్రియాంక , బిజెపి నాయకులు అంతటి సురేష్ గౌడ్ , సుర్వి సురేష్ గౌడ్ , వంటల గణేష్ యాదవ్, గోధుమ గడ్డ జంగారెడ్డి, సుర్వి లింగస్వామి గౌడ్ సుర్వి వెంకటేష్ గౌడ్, ఎలిమినేటి రాజేందర్ రెడ్డి, వంటల లింగస్వామి యాదవ్, దోనూరు భాస్కర్ రెడ్డి, వంటల లింగస్వామి యాదవ్ , ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, నోముల జనార్దన్ రెడ్డి, దోనూరు లింగారెడ్డి, ఏర్పుల రాజేష్, పగిళ్ల స్వామి, ఏర్పుల సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పుల నాగేష్ , ఏర్పుల గాలయ్య , ముఖ్యఅర్ల బిక్షపతి , కారోబార్ అంతటి నాగరాజు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మండల అధికారులు, వివిధ గ్రామాల ఉపసర్పంచులు,ప్రజాప్రతినిధులు, ఈ ఎల్ వి ఫౌండేషన్ టీం సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు,మహిళలు, యువకులు ,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు మంజూరు చేయండి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 4ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే అందజేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులకు రావలసిన ఆరు డిఏ బకాయిలు, పి ఆర్ సి అమలు, పెండింగ్ బకాయిలు తొందరగా విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ అరుణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, జిల్లా నాయకులు కె.రజనీకాంత్, వి.మధు, మండల ప్రధాన కార్యదర్శి పుర్రె రమేష్, నాయకులు కె.రమేష్, శ్రీనివాస్, ఆర్ జయదేవ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తో పేదల సొంతింటి కల సాకారం

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 4జగిత్యాల జిల్లా రాయికల్ మండల కైరీ గూడెం గ్రామంలో రాము కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనాథ పిల్లలు రాము కార్తీక్ లకు ఇందిరమ్మ ఇళ్లు కైరీ గూడెం గ్రామంలో మొత్తం 50ఇళ్లు ఉంటే ఇందిరమ్మ ఇళ్లు పథకం లో భాగంగా 10మంజూరు అయ్యాయి. పేదలకి ఆదర్శనీయం ఈ ఇల్లు...450 స్క్వేర్ ఫీట్ లో 5లక్షల్లో ఇళ్లు పూర్తి అయింది. నాయకులు కూడా ప్రజలకు సూచనలు ఇవ్వాలి. హెచ్చులకు పోయి పేద ప్రజలు అప్పులు చేయకండి. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తో పెదల సొంతింటి కల సాకారం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి,సర్పంచ్ కుర్ర మల్లవ్వ ఉప సర్పంచ్ నరేష్ మాజీ ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, కోల శ్రీనివాస్, సర్పంచ్ లు ఆకుల మల్లేశం, ప్రసాద్ నాయకులు ప్రభాకర్, ల గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పసుపు విత్తనశుద్ధిపై క్షేత్ర స్థాయి ప్రదర్శణ

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 4**

**శనివారం రోజున పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం దత్తత గ్రామముయినా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరులో పసుపు విత్తనశుద్ధిపై క్షేత్ర స్థాయి ప్రదర్శణ ద్వారా గ్రామ రైతులకు ప్రయోగత్మకంగా చూపించడం జరిగింది. అదే విధంగా మట్టి పరీక్షకొరకై మట్టి సేకరణ గురించి కుడా రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశోధన శాస్త్రవేత్తలు డా. పి. రవి, డా. కే. స్వాతి, వై. స్వాతి, యన్. సుమలత, గ్రామ సర్పంచు స్వామి, గ్రామ రైతులు రాంరెడ్డి, రాజు పాల్గొనడం జరిగింది.**



## భారతీయ శాస్త్రీయ నృత్యాలకు వేదికగా 'నృత్య దేవ అర్చన'



కొండాపూర్ వార్త మిర్రర్ : భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయాలను పరిరక్షించి, యువ కళాకారులను ప్రోత్సాహించేందుకు డొయన్స్ కాలనీలోని శ్రీ నారాయణి నాట్యాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'నృత్య దేవ అర్చన' రెండవ వార్షిక వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పలువురు కళాకారులు మహతి భిక్షూ కూచిపూడి నృత్యం, సబర్నిక్ డీ ఒడిస్సీ భారతీయ శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ సందర్భంగా నారాయణీ నాట్యాలయ వ్యవస్థాపకుడు ప్రముఖ భరతనాట్య గురువులు సంతోష్ కుమార్ తమాంగ్ మాట్లాడుతూ.. భారతీయ శాస్త్రీయ నృత్యాల అసలైన సంప్రదాయాన్ని భావితరాలకు అందించడంతో పాటు యువ కళాకారులు తమ ప్రతిభను అందరి ముందుంచే వేదికగా నిలిపే లక్ష్యంగా నృత్య దేవ అర్చన ట్రస్ట్ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాల ప్రతిభావంతులైన కళాకారులకు మరిన్ని ప్రదర్శన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



## మందమర్రి లోని 10వ వార్డు ఓటర్లకు ఎస్ ఐ ఆర్ సమగ్ర సవరణ

వార్త మిర్రర్, మందమర్రి జులై 4 : పట్టణంలోనీ పదవ వార్డు 46వ బూత్ లో ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు. చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు అలాగే గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మందమర్రి పట్టణంలో ఓటరుకు సమన్వయంగా అధికారులు ఇచ్చిన పత్రాలను ఎలా పూజించాలో వారు వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఓటర్కు అర్థమయ్యేలా వివరిస్తూ పత్రాలను అందజేశారు. ఎవరైనా మిస్ అయితే ఆన్లైన్లో ఓటు హక్కు అప్లై చేసుకునే అవకాశం కూడా ఉందని దానిని పోటు రాని ప్రతి ఒక్క వ్యక్తి నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని వారు వివరించారు. జులై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు అధికారుల వద్దకు వచ్చి వారి సలహాల మేరకు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఎస్ ఐ ఆర్. సమగ్ర సర్వే పైన ఎవరు అపోహలు పెట్టుకోవద్దని ఏమన్నా డౌట్స్ ఉంటే అధికారుల వద్దకు వచ్చి సలహాలు సూచనలు తీసుకోవాల్సిందిగా వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ మహిళా టౌన్ ప్రెసిడెంట్ గడ్డం రజిని ఎండి. శమీమా లక్ష్మి అలాగే వార్డు సభ్యులు. తదితరులు పాల్గొన్నారు,



## ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 4

జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ కురుమపల్లి, అల్లిపూర్, అయోధ్య గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అంతకుముందు కురుమపల్లి గ్రామంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వెంట ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, ఎంపిడిఓ చిరంజీవి, కోల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మెన్ గన్నె రాజిరెడ్డి, సురేందర్ నాయక్, సర్పంచులు గౌతమివెంకటేష్, మల్లేష్, గంగాధర్, మాజీ సర్పంచులు, గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతిని కాపాడుకుందాం.. మనుగడను చాటుకుందాం!

### మొక్కలు నాటిన కౌన్సిలర్ పాక చిరంజీవి, కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 04 ప్రకృతిని కాపాడితేనే మానవ మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని 'విశాలభారతి హైస్కూల్'లో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డితో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చిరంజీవి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే మొక్కల పెంపకంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పర్యావరణ హిత కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రధానోపాధ్యాయులు ముత్యం శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవరకొండగిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 'వాయిస్-4' శిక్షణ

### మహిళా సాధికారతకు నాయకత్వ నైపుణ్యాలే పునాది



దేవరకొండ జూలై 04 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం నాడు మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించి, సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా చేయడమే లక్ష్యంగా 'వాయిస్-4' శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత స్వేచ్ఛ నాయకత్వ లక్షణాలు కమ్యూనికేషన్ నైపుణ్యాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణలో పాల్గొన్న మహిళలకు సమాజంలో నాయకత్వ పాత్రను ఎలా పోషించాలి, సమస్యలను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలి, సమర్థవంతమైన సంభాషణ ద్వారా ప్రజల్లో అవగాహన ఎలా పెంచాలి అనే అంశాలపై నిపుణులు వివరించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకుని ఆర్థిక, సామాజిక, వ్యక్తిగత రంగాల్లో మరింత ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ, ఇలాంటి శిక్షణలు గ్రామీణ మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు నాయకత్వ లక్షణాలను మరింత మెరుగుపరుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం కవిత, హెచ్ డబ్ల్యు ఓ శేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు వాయిస్ టీమ్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

### మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది జులై 04 ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రైతు వేదికలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జాతీయ పత్తి ఉత్పాదకత మిషన్లో భాగంగా ఏర్పాటుచేసిన ఉచిత పత్తి విత్తనాలను మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, సింగిల్విండో ఛైర్మన్ చింతల దామోదర్రెడ్డిలతో కలిసి ఆయన పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పత్తి మొక్కలు ఎత్తు పెరగకుండా ఉండడానికి మెపిక్వాట్ క్లోరైడ్ను పిచికారి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారుల సేవలను ప్రతి రైతు తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. సాంకేతిక సలహాలు తీసుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్విండో వైస్ఛైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ కొసనం రాకేశ్రెడ్డి, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే కాకముందే జగన్నాథ్ పూర్ లో అనేక సేవా కార్యక్రమాలు చేశా

### నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

### బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 4

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం గన్నాథ్ పూర్ లో గ్రామంలో 75 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాయకపు గూడెం వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, వస్తాపూర్ గ్రామంలో 1 కోటి రూపాయల నిధులతో పి ఆర్ రోడ్డు నుండి లంబాడి తండా వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఆలయనాయక తండా లో 4లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్నాథ్ పూర్ గ్రామం నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతం. ఎమ్మెల్యే కాకముందే అనేక సేవా కార్యక్రమాలు ఇక్కడ నిర్వహించడం జరిగింది. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు పాత బకాయిలను ఈ ప్రభుత్వం చెల్లిస్తుంది అని గుర్తు చేశారు. బోర్నపల్లి, జగన్నాథ్ పూర్ బ్రిడ్జి ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అని, జగన్నాథ్ పూర్ చాలా వెనుకబడిన ప్రాంతంగా కేంద్రం గుర్తించింది అని, పీఎం జన్మన్ కార్యక్రమంలో జగన్నాథ్ పూర్ ను చేర్చడం జరిగింది అన్నారు. కేంద్రమంత్రి జువెల్ ఓరం గతంలో రాయికల్ వచ్చినపుడు బ్రిడ్జి మంజూరుకు హామీ ఇచ్చారు అని, అభివృద్ధి కోసం ఎంపీ అరవింద్ తో కలిసి ఢిల్లీకి సైతం వెళ్లడం జరిగింది అని అక్కడ కేంద్ర మంత్రులను కలిసి జగన్నాథ్ పూర్ బ్రిడ్జి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది అన్నారు. ఎంపీ అరవింద్ గెలిచి 7ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికీ జగన్నాధ పూర్ బ్రిడ్జి విషయంలో నోరు మెదపడం లేదు, ఒక్కసారైనా జగన్నాథ్ పూర్ వచ్చారా ఇక్కడి సమస్యలు తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. పిఎం జన్మన్ పథకంలో ఉన్న గ్రామానికి నిధులు రావాల్సి ఉంది ఎంపీ ఎన్ని విమర్శించిన అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతా. నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం అన్నారు. మేము అభివృద్ధి పనులు చేసి సోషల్ మీడియాలో పెడితే, మీరు ఇష్టారీతిన విమర్శలు చేయటం, వాటినీ సోషల్ మీడియాలో పెట్టడం మాత్రమే చేస్తున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తారు అని దాదాపు 30సార్లు జగన్నాథ్ పూర్ వివిధ కార్యక్రమాలకు హాజరయ్యానని అన్నారు. ఒక కోటి 75 లక్షలతో నేడు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయటం జరిగింది. ఇంకొక సీనియర్ నాయకులు నా వల్లనే జగన్నాథ్ పూర్ కు నిధుల మంజూరయ్యాయని, కొబ్బరికాయ కొట్టి వెళ్లిపోయారని, ఒక్కసారైనా పనులు ప్రారంభానికి చొరవ తీసుకోలేదని అన్నారు. దళితుడు మంత్రి కావడం ఓర్వలేకనే దశాబ్ద కాలం కేసీఆర్ ను తిట్టి అదే పార్టీ మారీ ఇష్టానుసారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ, మంత్రులపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తారని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని అన్నారు. గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం పండగలా జరుగుతున్నాయి అని అన్నారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, సర్పంచులు పరచ శంకర్, గూగులవత్ తిరుపతి, జ్యోతి, మాజీ ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, కోల శ్రీనివాస్, పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, ఉప సర్పంచులు మల్లయ్య, అమ్జద్, గణేష్ నాయక్, సర్పంచ్ ప్రసాద్, ఎంపిడిఓ చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, ఎంపీవో సుష్మ, ట్రైబల్ ఏఈ, మాజీ సర్పంచులు బిర్సా, మాజీ ఉప సర్పంచ్ ముజాహిద్, మాజీ ఏఎంసీ చైర్మెన్ గన్నె రాజిరెడ్డి, మండల సర్పంచులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకాన్ని రద్దు చేయాలి -- ముషిపట్ల మాజీ సర్పంచ్ తండా సత్తయ్య గౌడ్



వార్తా మిర్రర్ మోత్కూర్ జులై4

మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి నియామకాన్ని వెంటనే రద్దు చేసి, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను సేకరించిన అనంతరం మాత్రమే కొత్త నియామకం చేపట్టాలని మాజీ సర్పంచ్ తండా సత్తయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. ప్రస్తుతం ప్రకటించిన మండల అధ్యక్షుడి నియామకం ఎలాంటి సమావేశం నిర్వహించకుండా, పార్టీ శ్రేణుల అభిప్రాయాలను తెలుసుకోకుండా, స్థానిక నాయకులతో సంప్రదింపులు జరపకుండా ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయంతో ప్రకటించబడిందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి విధానం పార్టీ కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఉందని, వెంటనే ఈ నియామకాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాను రెండు పర్యాయాలు ముషిపట్ల గ్రామ సర్పంచ్గా పనిచేశానని, గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ పార్టీ బలోపేతానికి సేవలందిస్తున్న సీనియర్ నాయకుడినని తండా సత్తయ్య గౌడ్ తెలిపారు. తనలాంటి సీనియర్ నాయకులను పక్కనపెట్టి, సంప్రదింపులు లేకుండా నియామకాలు చేపట్టడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నియోజకవర్గ ఇన్చార్జి గుడిపాటి నర్సయ్యతో పాటు ఇతర ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాలను తీసుకుని, అందరి ఏకాభిప్రాయం మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని నియమించాలని ఆయన కోరారు. పార్టీ ఐక్యత, కార్యకర్తల మనోభావాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా నియామక ప్రక్రియ చేపట్టాలని తండా సత్తయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. ఈ పత్రిక సమావేశంలో పాల్గొన్నవారు మున్సిపల్ కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న , మెంట రమణా నగేష్ ,కోల ప్రమీల రాములు, మార్కెట్ డైరెక్టర్ ఎండి సమిరుద్దీన్ , పనకబండ మాజీ సర్పంచ్ సుదగని పాండు, జినుకల కనకయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రనిపల్లి సందీప్ ఎన్ ఎస్ యుఐమండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను, ముషిపట్ల గ్రామ అధ్యక్షుడు కొల్లు రమేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, ఎండి షాకిరుద్దీన్, బుషిపక నరేష్, బీసు రాహుల్, కొల్లూరి యాదగిరి, కెమిడి రాములు, బుశిపాక పరుశురాములు, బుషిపక సైదులు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ కంట్రోల్ ఆనంద్ రావు కు మైక్ సెట్ అందజేసిన ట్రినిటీ స్కూల్ యాజమాన్యం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 04

చౌటుప్పల్ మండల కేంద్రంలోని ట్రినిటీ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం నికి ఆర్టీసీ కంట్రోల్ ఆనంద్ రావుకు స్థానిక సిఐ మన్మధ కుమార్, ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కే వి బి కృష్ణారావు, చేతుల మీదుగా మైక్ సెట్ బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఐ మన్మధ కుమార్ ప్రయాణికులకు బస్సు వేళలు తెలుపుటకు మైక్ సెట్ బహుకరించిన స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు...